# ACTIVITY 13

**Workshop: "Awareness program on all competitive exams By Mrs. Deepika Reddy – Award Winning Eminent Faculty & Mentor – Founder of Shikara Academy"**

## WORKSHOP BROCHURE



## Speech given by Principal Dr. P. Surekha




## Creating Awareness about Competitive Exams By Resource Person Mrs. Deepika Reddy, Founder – Shikara Academy



## Interacting With All the Students at the Time of Workshop



## Question & Answers Session



# PAPER CLIPPINGS

ఈనాడు

శ్రీకాకుళం

మంగళవారం సెప్టెంబరు 20, 2022 7

## పోటీ పరీక్షలపై అవగాహన తప్పనిసరి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డిగ్రీ స్థాయి నుంచే పోటీ పరీక్షలపై సంపూర్ణ అవగాహన ఉండాలని హైదరాబాద్‌కు చెందిన శిఖా అకాడమి వ్యవస్థాపకురాలు దీపికారెడ్డి అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జి సెంటర్, కెరీర్ గైడెన్సు సెల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు. సంస్థ డైరెక్టర్ ఢిల్లీబాబు, ప్రిన్సిపల్ పి.సురేఖ, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, జేకేసీ సమన్వయకర్త పైడితల్లి, ఐక్యూఏసీ సమన్వయకర్త శాంతిదేవి పాల్గొన్నారు.

సాక్షి

శ్రీకాకుళం

మంగళవారం । 20 । సెప్టెంబర్ । 2022

## విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న దీపికారెడ్డి

శ్రీకాకుళం న్యూకాలనీ: పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని హైదరాబాద్‌కు చెందిన శిఖా అకాడమీ వ్యవస్థాపకురాలు, ఉపాన్యాసకురాలు దీపికారెడ్డి అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ), కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కళాశాల విద్యార్థులకు డిగ్రీ స్థాయి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధత కావడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వెలువరిస్తున్న నోటిఫికేషన్లను వివరించి.. వాటికి ఎలా సిద్ధం కావాలో తెలియజేశారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, అకాడమీ ఎండీ ఢిల్లీబాబు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ శాంతిదేవి, జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పైడితల్లి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ ఆర్.రవిశంకర్ పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలపై అవగాహనకు వర్క్‌షాప్



(నిజం న్యూస్ శ్రీకాకుళం)

డిగ్రీ స్థాయి నుంచి పోటీ పరీక్షలపై సంపూర్ణ అవగాహనతో విజయం సాకారమౌతుందని ఆదిశగా స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వర్క్ షాపును నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి. సురేఖ తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీ పరీక్షల్లోనైనా విజయం సాధించేందుకుఈ వర్క్ షాపు ఎంతగానో దోహదపడుతుందని అవసరమైన అవగాహన మెలుకవలు తెలుసుకునేందుకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వర్క్ షాపును విజయవంతంచేయాలని సికా అకాడమి వ్యవస్థాపకురాలు మెంటా దీపికరెడ్డి తెలిపారు. జాతీయ , రాష్ట్ర స్థాయిలో సివిల్ సర్వీస్ పరీక్షల నుంచి వివిధ పోటీ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై ఈ వర్క్‌షాపులో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. డైరక్టర్ ఢిల్లీబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 20 శాతం మెరిట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ శాంతి దేవి, వైస్ ప్రిన్సిపాల్ సత్యన్నారాయణ, జెకేసి కోఆర్డినేటర్ డాక్టర్ పైడి తల్లి, కేరియర్‌గైడెన్స్ కన్వీనర్ రవిశంకర్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.